కోలేకపోతున్నారు. ఆనందమనేది అందమైన పదార్థముల యందు మాత్రం గుర్తించెదము. పదార్థములయందు ఆనందము ఇమిడి ఉండదు. బయటి ప్రపంచములో ఆనందమనేది మనకు లభ్యము కాదు. ఆనందము నీయందే ఇమిడి ఉన్నది. ఆనందము నీయందే కూడి ఉంటున్నది. ఇది నీ భావోద్రేకముల చేత కలిగే ప్రతిబింబములే. ఒక మెత్తని పత్తివలె కనిపించే పక్షిని చూసి కవి దానిని అనేక రకములుగా వర్ణిస్తాడు. కాని అదే పక్షిని చూసి హంతకుడు దాని మాంసపు రుచిని మాత్రమే వర్ణిస్తాడు. మానవుల అభిరుచులు వేరువేరుగా ఉండటము చేతనే అందము కూడను వేరువేరుగా ఉంటుంటాది. పతికి దూరమైన సీతాసతి అశోకవనములో ఏకాంతముగా ఉంటున్నది. అశోక వనములో అనేక విధములైన ఆకర్షణీయమైన అందమైన వస్తువులంతా రావణుడు నిర్మించాడు. ఆ అశోకవనములోని వస్తువులు ప్రపంచములో ఎక్కడా లేవని చెప్పవచ్చును. అంతటి ఆకర్షణీయమైన అందమైన వస్తువులంతా రావణుడు ఏర్పరచాడు. అంతటి ఆకర్షణీయమైన అందమైన విచిత్రమైన వస్తువులుండినప్పటికిని సీతకు ఆనందాన్ని అందించ లేకపోయినవి. కనుక పదార్థముల ద్వారా మనకు ఆనందము లభ్యమవుతున్నాదా? ఇది కేవలము కల్ల.

కొంతసేపటికి అశోకవృక్షము పైకి ఆకుల మరుగున కూర్చున్న ఒక కోతిగానమును ప్రారంభించినది. ఆ గానం వినబడిన తక్షణమే ఏనాడు తలెత్తి చూడని సీతాదేవి ఆ వృక్షముపైన చూసింది. ఈ కోతి ఆమెకు చాలా అందంగా కనిపించింది. అశోకవనములో అందమైన వస్తువులు ఎన్నియో ఉండగా ఆనందించక ఆ కోతితో ఆనందించటములో ఉన్న అంతరార్థమేమిటి? ఆమెకు ఆనందము నందించే రామకథను పాడటంచేతనే ఆమెకు అందంగా కనిపించింది. తిరిగి సీతకొక సందేహం ప్రారంభమైంది. దుష్టుడు, దుర్మార్గుడైన రావణుడు ఈ వేషముతో వచ్చి నన్నాకర్షించటానికి పూనుకొంటున్నాడో ఏమో అనే సందేహం కలిగింది. హనుమంతుని నోటి నుండి పవిత్రమైన మాటలు వెలువడుతూ వచ్చాయి.

**శ్రీమద్రవికుల మందు జనించి సీతాదేవిని ప్రీతి వరించి**
**ప్రేమ నహల్యా శాపము దీర్చి ప్రియభక్తుల రక్షించిన శ్రీరఘు**
**రామ రామ రామ సీతా, రామ రామ రామ సీతా**

srisathyasaivachanamrutam

జవాబు. కానీ ఈనాడు ఇంత విశాలమైన ప్రేమగాని ఇంత విశాలమైన సేవకాని ఏ మానవునియందు కానరావటం లేదు. మన సంస్థ విద్యార్థులైనా దీనికి కొంతవరకు తోడ్పడి చేదోడు వాదోడుగా పూనుకుంటారని ఆశ చేతను ఈ Institute స్థాపించాము.

## శ్రద్ధాభక్తులు పెంపొందించుకోండి

విద్యార్థులారా! విద్యావిషయములో మీకెంత శ్రద్ధాభక్తులు కలవో అంతకంటె అధికముగా దైవవిషయమునందు శ్రద్ధా భక్తులు పోషించుకోండి. ఈనాడు ప్రపంచములో ఎంత మంది విద్యావంతులుంటున్నారు. ఎంతోమంది మేధావులుంటున్నారు. తెలివితేటలు కలిగిన వారెందరో ఉంటున్నారు. కానీ దేశమునకు శాంతి భద్రతలు ఇవ్వలేక పోతున్నారు. కారణమేమిటి? ఈ మేధాశక్తులు, ఈ విద్యాశక్తులు, ఈ తెలివితేటలు తమకుతాము అభివృద్ధి గావించుకొనుటకై ఉపయోగపెడుతున్నారే గాని 'లోకాస్సమస్తాః సుఖినో భవంతు' అనే విశాల హృదయం లేకపోవటమే కారణం. తన శరీర మానసిక బుద్ధి శక్తులు తన నిమిత్తమై ఏ విధంగా ఉపయోగపెడుతున్నాడో సమాజ నిమిత్తము కూడను ఈ శరీర మనో బుద్ధి శక్తులను ఉపయోగపెట్టాలి. భారతదేశమందే కాక ఇతర దేశములయందుకూడను గొప్ప గొప్ప విద్యావంతులున్నారు. కానీ వారంతా కేవలము విద్యావంతులుగా రూపొందుతున్నారేగాని జ్ఞానులని చెప్పటానికి సాధ్యము కాదు.

జ్ఞానికి విద్యావంతునికి ఉన్న వ్యత్యాసమేమిటో మీకు చెప్పాను. రాముడు 34 విద్యలు చదువుకున్నాడు. రావణుడు 64 విద్యలు చదివాడు. కాని రావణుడు మూర్ఖుడు అన్నాడు వాల్మీకి. 'రావణో నామ మూర్ఖోఽసౌ" అన్నాడు. రావణుడు మూర్ఖుడు. రాముడు జ్ఞాని అన్నాడు. అతను జ్ఞాని కావటానికి ఇతను మూర్ఖుడు కావటానికి ఏం చదువులో తక్కువనా ఇన్ని చదువులు చదివిన రావణాసురుడు ఇంద్రియాలకు వశమైపోయాడు. కనుకనే మూర్ఖుడై పోయాడు. రాముడు ఇంద్రియాలను నిగ్రహించాడు. అందువల్లనే జ్ఞాని అయ్యాడు. కేవలము మేధాశక్తి కలిగినవాడు కాదు జ్ఞాని. ఇంద్రియ నిగ్రహము కలిగినవాడే జ్ఞాని. హిరణ్యకశిపుడు ఎన్ని రకములుగానో విద్యార్థియైన ప్రహ్లాదునికి బోధించాడు హిరణ్యకశిపుడు చదివినంత చదువు అతనికి ఉన్న శక్తి సామర్థ్యములు మరొకనికి లేవు. ఈనాడు సైంటిస్టులంతా ఏయే

srisathyasaivachanamrutam

